క్లుప్తంగా

నాడు నేడు పనులు పరిశీలన



ఎంఈఓలతో చర్చిస్తున్న డీఈఓ సుధాకర్ రెడ్డి

సంజామల: మండల కేంద్రం సంజామలలో కస్తూర్బాలో జరుగున్న నాడు నేడు పనులను డీఈఓ సుధాకర్ రెడ్డి బుధవారం పరిశీంచారు. డీఈఓ మాట్లాడుతూ పనులను త్వరగా పూర్తి చేయాని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలల సందర్శించి విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు. అనంతరం కానాల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. డీఈఓ వెంట ఎంఈఓలు రాజయ్య, ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

హెల్త్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సూచించారు. ఒకటవ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ బాలరాజు, మహర్షి ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఈఈ శ్రీహరిగోపాల్

కోవెలకుంట్ల: నవరత్నాలు– పేదలందరికీ ఇళ్లు పథకం కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ ఈఈ శ్రీహరిగోపాల్ సూచించారు. బుధవారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో మండలంలోని సచివాలయ ఇంజినీరింగ్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇంటి స్థలాలతో పాటు పక్కాగృహాలు మంజూరు చేసిందన్నారు. మూడు విడతల్లో రూ. 1.80 లక్షల బిల్లులు చెల్లిస్తోందన్నారు. బేస్‌మెంట్, లింటల్, ఆర్‌సీ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ మద్దిలేటి, ఏపీఓ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని వడ్డెపేట కాలనీకి చెందిన యువకుడు అదృశ్యం అయినట్లు తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల మేరకు కాలనీకి చెందిన బొంత సతీష్ అనే యువకుడు మంగళవారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆయా ప్రాంతాలు, బంధువుల దగ్గర ఆరా తీసినా ఆచూకి తెలియలేదు. తల్లి సుభాషిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ బుధవారం తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభం ఊరేగింపు

కోవెలకుంట్ల: పట్టణంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ధ్వజస్తంభాన్ని పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కానాల రవీంద్రనాథరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

16న జాతీయ మెగా లోక్ అదాలత్

డోన్ టౌన్ : మార్చి 9న నిర్వహించాల్సిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం 16 తేదీన నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి తంగమణి తెలిపారు. స్థానిక సబ్ కోర్టు ఆవరణంలోని ఛాంబర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జడ్జి మాట్లాడారు. శివరాత్రి పర్వదినం నేపథ్యంలో మార్చి 9 జరగాల్సిన లోక్ అదాలత్ కార్యక్రమం వాయిదా పడిందన్నారు. ఈ విషయంపై రాజీ అయ్యే కక్షిదారులందరికీ సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.

కల్తీ సరుకులు విక్రయిస్తే చర్యలు

బేతంచెర్ల: కిరాణా దుకాణాలు, బేకరీలు, హోటళ్లలో కల్తీ సరుకులు, ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని నంద్యాల ఫుడ్ ఇన్‌స్పెక్టర్ షేక్ కాశీమ్ వలీ హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని కిరాణ దుకాణం, బేకరీలను ఆయన తనిఖీ చేశారు. నాణ్యమైన వస్తువులు ప్రజలకు విక్రయించాలని దుకాణదారులకు సూచించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- రూ.1.52 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల



ఓహెచ్ఆర్‌ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని

సంజామల : సంక్షేమం,అభివృద్ధికి సమ ప్రాధాన్యనిస్తూ సంజామలను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ప్రతి పల్లె పట్టణాలతో పోటీ పడే విధంగా రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మండల కేంద్రం సంజామలలో రూ.1.52 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. రూ.40 లక్షలతో సచివాలయం, రూ.35 లక్షలతో ఓహెచ్ఆర్ ట్యాంక్, రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం, ఎస్‌సీ,ఎస్‌టీ,బీసీ కాలనీలలో రూ.45 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూల్, నంద్యాల జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బరెడ్డి, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బీవీ నాగర్జున రెడ్డి, మండల వైస్ ఎంపీపీ చిన్న బాబు తదితరులతో కలసి ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని మాట్లడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పట్టణాలతో పాటు గ్రామాలను సైతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. వైఎస్సార్‌సీపీ సర్కార్ పేదల ప్రభుత్వమని, వారికి ఇచ్చిన ప్రతి హామి నేరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ముక్కమల్ల గ్రామాని దాదాపు రూ.28 కోట్లు ఖర్చు చేసి గ్రామాన్ని అభివృద్ధి పరిచాం అని అన్నారు. గత ప్రభుత్వాలు మాటాలు చెప్పి ఓట్లు వేపించుకున్నాయని, వైస్సార్‌సీపీ ప్రభుత్వంలో చెప్పినవి, చెప్పన హామీలు అమలు చేసిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగ కుమార్, వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పోచా వెంకట్రామి రెడ్డి, బత్తుల రామ చంద్ర రెడ్డి, శివ రామిరెడ్డి, గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి, ముచ్చలపూరి దొర, నరసింహారెడ్డి, ఎస్‌సీ బాబు, తోట రామ క్రిష్ణ రెడ్డి, రహమతుల్ల, సూదుల ప్రతాప్ రెడ్డి, కుపేంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే



టైలర్స్‌డే సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మండల కోఆప్షన్ మెంబర్, టైలర్లు



బనగానపల్లెలో కేక్ కట్ చేస్తున్న టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూర్‌బాషా



కేక్‌కట్ చేస్తున్న మహిళా టైలర్లు

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దర్జీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని మండల కో ఆప్షన్‌మెంబర్, పట్టణ టైలర్ల సంఘం అధ్యక్షుడు దిల్కాబాషా అన్నారు. కోవెలకుంట్లలో కేక్‌కట్ చేసి టైలర్లు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైలర్ల సంక్షేమం కోసం ఒక్కో టైలర్‌కు ఏడాదికి రూ. 10 వేలు అందజేస్తూ సీఎం జగనన్న అండగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే స్థానిక గాంధీనగర్‌లో ప్రతిభా టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టైలర్స్‌డే కార్యక్రమానికి మహిళా టైలరింగ్ ఎన్‌జీఓ రోజారమణి, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీంబాష, సీపీఎం జిల్లా నాయకుడు సుధాకర్, కుందూపరిరక్షణ సమితి అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళా టైలర్లు జులేఖాబి, లక్ష్మిదేవి, అపర్ణ కేక్‌కట్ చేశారు. బాలాజీ కాంప్లెక్స్‌లో సావిత్రిబాయి పులే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షురాలు సావిత్రి, మరో యూనియన్ అధ్యక్షుడు అహమ్మద్‌బాష ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలు నిర్వహించారు.

ప్యాపిలి: రెడీమేడ్ దుస్తుల కారణంగా నష్టపోతున్న దర్జీలను (టైలర్లను) ఆదరించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుదాం అని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు మత్తు బాబా సాహెబ్, శ్యాంసన్ అన్నారు. ప్రపంచ దర్జీ కళా దినోత్సవం సందర్భంగా బుధవారం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో టైలర్లతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గాంధీ సర్కిల్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు శివ, నరసింహులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని పండ్లాపురం రోడ్డులో ఉన్న శ్రీ దస్తగిరిస్వామి దర్గా ఆవరణంలో టైలర్స్ డే దినోత్సవాన్ని బనగానపల్లె టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూర్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దస్తగిరి, సెక్రటరీ బాలుడు, జాయింట్ సెక్రటరీ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

డోన్ : వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఏశక్తి అడ్డుకోలేదని, వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లో విజయం సాధిస్తామని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో బుధవారం 'నేను సిద్ధం .. మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ ఏజెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశంలోనే మంచి చేసింటేనే ఓటు వేయండి అని కోరిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అనే విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తించుకోవాలన్నారు. ప్రలోభాలు, అబద్ధాలు మనకు చేతకావనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఎన్ని రాజకీయ పార్టీలు కలిసి వచ్చినా సింగిల్‌గా పోటీచేసే వైఎస్సార్‌సీపీని నిలువరించే సత్తా ఆ పార్టీకి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీటీసీ బద్దల రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిరంజీవి, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, నాయకులు దినేష్‌గౌడ్, ఆర్‌ఈ రాజవర్దన్, ప్రతాప్‌రెడ్డి, ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ముస్తాబు!

- రూ.99.24లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రూ.23.94లక్షలతో కునుకుంట్లలో నిర్మించిన రైతుభరోసా కేంద్రం



రూ.22.6లక్షలతో మన్నేనాయక్ తండాలో నిర్మించిన వాటర్ ట్యాంక్

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పల్లెలు సైతం అభివృద్ధి బాట పట్టాయి. ప్రభుత్వ కార్యాలయాలు, సీసీ రోడ్ల నిర్మాణాలతో గ్రామాలు పట్టణాలను తలపిస్తున్నాయి. మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంతో పాటు మజారా గ్రామాల్లోనూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పరుగులు పెడుతుంది. ఈ మేరకు కునుకుంట్లలో రూ.23.94లక్షలతో చేపట్టిన రైతుభరోసా కేంద్రం, రూ.24.8 లక్షలతో చేపట్టిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలు పూర్తయ్యాయి. ప్రారంభోత్సవానికి ముస్తాబయ్యాయి. అదేవిధంగా మన్నేనాయక్ తండాలో రూ.22.6లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్, రూ.5లక్షలతో సీసీ రోడ్డు, మద్దికుంట తండాలో రూ.17.9లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్, ఇస్రానాయక్ తండాలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలు జరిగాయి. మొత్తం రూ.99.24లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులను గురువారం ప్రారంభిస్తారని అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పురుషోత్తం నాయుడు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాలకు సంబంధించి పేదలకు ఎమ్మెల్యే భూ పట్టాల పంపిణీ చేస్తారన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వారు చెప్పారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులతో సంతరించుకున్న సరికొత్త శోభను చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి తండా వాసుల నుంచి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.



రూ.24.8 లక్షలతో కునుకుంట్లలో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్

ప్రజల వద్దకే పాలన ప్రభుత్వం లక్ష్యం



కోట్రాయి గ్రామంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్ : ప్రజల వద్దకే పాలన వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చారని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఎద్దుపెంట, కోట్రాయి, చనుగొండ్ల గ్రామాలలో బుధవారం ఎంపీపీ ఆధ్వర్యంలో రైతు భరోసా, హెల్త్ సెంటర్, గ్రామ సచివాలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సేవలు అందజేసేందుకు సీఎం జగనన్న సచివాయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్‌లు ఏర్పాటు చేశారన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందజేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. మండలంలో ఎక్కడ కూడ తాగునీటి సమస్యలేకుండా చేస్తున్నామని అన్నారు. రోడ్లు లేని ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని రూ.2.500కోట్ల రూపాయలతో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీపీ కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, వైస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్‌లు బంగారు జయచంద్ర, నాగన్న, ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఏఓ అబ్బుల్‌షఫీ, ఏఈ నారాయణ పాల్గొన్నారు.

బీమా సాయం చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం బాధిత కుటుంబాలకు కాటసాని రామిరెడ్డి వైఎస్సార్ బీమా చెక్కులు అందజేశారు. ఏడు కుటుంబాలకు రూ.26లక్షల చెక్కులను పంపిణీ చేశారు. యనకండ్ల గ్రామానికి చెందిన తాటికాయల ప్రసాద్ కుటుంబానికి, తమ్మడపల్లి గ్రామానికి చెందిన శీనయ్యకు ఒక్కొక్కరికి రూ.3 లక్షలు, కోవేలకుంట్ల పట్టణానికి చెందిన జి సుధాకర్‌రెడ్డి రూ.6.50లక్షలు, అవుకు మండలం కొనపురం గ్రామానికి చెందిన ఆకుల రామచంద్రుడు కుటుంబానికి రూ.5.50లక్షలు, పి మాధవరెడ్డికి రూ.2లక్షలు. భానుముక్కలకు చెందిన జీ మధుశేఖర్ కుటుంబానికి రూ.3లక్షలు, నిలువుగండ్ల గ్రామానికి చెందిన రామచరణ్ కుటుంబానికి రూ.3లక్షలు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మరో నలుగురికి మొత్తం రూ.16 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ప్రదర్శిస్తున్న దృశ్యం



రామన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోవెలకుంట్ల: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని ఎంఈఓ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత, బాలికోన్నత, సెయింట్ జోసఫ్స్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు రాజయ్య, అరుణకుమారి, గీత ఆధ్వర్యంలో ముందుగా సీవీ రామన్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ డేను పురష్కరించుకుని వివిధ పరికరాలను తయారు చేసి ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. అనంతరం సైన్స్ డే ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుదర్శన్, అరవింద్, ఉపేంద్ర, ఉసేన్, చైతన్య అనే విద్యార్థులు బహుమతులు కై వసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శివశంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, శ్రీపతి, జహీరాబీ, నాగేశుడు, తిరుపతిరెడ్డి, సుధీర్, సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమేష్,

డోన్ టౌన్ : విజ్ఞాన శాస్త్రం లేనిదే జీవిత మనుగడ లేదని సైన్స్‌తోనే జీవితం ముడిపడి ఉందని మండల విద్యాధికారిణి-2 రాజేశ్వరి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురష్కరించుకొని బుధవారం పాతపేట హైస్కూల్లో హెచ్ఎం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీవి రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్,సుబ్బారెడ్డి,లక్ష్మయ్య,అనంత శ్రీనివాసులు,లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బాలగంగాధర్ రెడ్డి, టంగుటూరు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పర్వీన్ భానుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్‌కు సంబంధించి రూపొందించిన నమూనాల ప్రదర్శన చేశారు.

కొలిమిగుండ్ల: పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథం,విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి పెంపొందించుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని రామ్‌కో సిమెంట్ యూనిట్ హెడ్ రెడ్డినాగరాజు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కొలిమిగుండ్లలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం భౌతిక శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా తిలకించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.

సంజామల: మండల పరిధిలోని కానాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్రం దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ శంకరయ్యను సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయులు రామ సుబ్బరెడ్డి, ఓబులేసు, నారాయణ, సావిత్రమ్మ, దీప్లానాయక్, వ్యాయమ ఉపాధ్యాయుడు చిన్న మౌలాలి పాల్గొన్నారు.

బేతంచెర్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించి రేపటి తరం శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ సోమశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూలును ఎంఈఓ తనిఖీ నిర్వహించారు. మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ మరియదాసు ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ రాతి యుగం నుంచి రాకెట్‌యుగం వరకు నడిపిన అంశం సైన్స్ అన్నారు. చైతన్య స్కూలలో ఏర్పాటు చేసి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు తిలకించి అభినందించారు.



రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్యాపిలి: సైన్స్ రంగంలో సర్ సీవీ రామన్ అందించిన సేవలు చిరస్మరణీయమని బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం స్వర్ణలత అన్నారు. స్థానిక పాఠశాలలో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, సత్యనారాయణ, శాంతిప్రియ, సునీత, వనజ, సోమ్లిబాయి, ప్రసన్నలక్ష్మి, సునందరాణి పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కామేశ్వరరావు

బనగానపల్లె రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని బనగానపల్లె నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ కామేశ్వర రావు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో నియోజకవర్గంలో సెక్టోరియల్, పోలీసు ఆఫీసర్స్‌కు ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ మార్చిలో శివరాత్రి తరువాత ఎప్పుడైనా ఎన్నికల ప్రకటన రావచ్చన్నారు. నియోజకవర్గంలో మొత్తం 277 పోలింగ్‌బూత్‌లు ఉన్నాయని, ఎన్నికల ప్రకటన వచ్చిన 24 గంటల్లోపు ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణలో ఉన్న పొలిటికల్ నాయకుల ఫొటోలను, ఫెక్సీలను, ప్రకటనలను తొలగించాలన్నారు. అదేవిధంగా 48 గంటలోపు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, 72 గంటల్లోపు ఎన్నికల అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి బహిరంగం ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ప్రకటనలు ఉంటే పరిశీలించి సమాచారం వెంటనే ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల సీఐ జయచంద్ర, కొలిమిగుండ్ల సీఐ గోపీనాథ్‌రెడ్డి, బనగానపల్లె,అవుకు,కొలిమిగుండ్ల, సంజామల కోవెలకుంట్ల మండలాల సెక్టోరియల్, పోలీసు ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి



నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్య క్షులు జయంతి వెంకటేశ్వర్లు, యువజన విభాగం ఏపీ అధ్యక్షులు శబరి వరప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని అమ్మవారి శాల ఆవరణంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య సభ్యుల ప్రమాణ స్వీకారం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గుండాగోపాల్, మండల అధ్యక్షులు కందగడ్డల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య ప్రథమ అధ్యక్షుడు బొగ్గరపు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి భీమిశెట్టి రాజేంద్ర, కార్యనిర్వాహక అధ్యక్షులు కలికి వెంకట సతీష్, కోశాధికారి బచ్చు లక్ష్మీ నారాయణతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు నాగ సుప్రజ, కార్యనిర్వాహక అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆర్యవైశ్యులు శ్యామ్ సుందర్ లాల్, శ్యామ్ సుందర్ గుప్తా, మట్టా రాజేష్, విష్ణు, బళ్లాని సూర్య, కిశోర్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని శంకరాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంత్ రెడ్డి (61) అనారోగ్యంతో మృతి చెందాడు. బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కౌన్సిలర్ ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి తదితరులు హనుమంత్‌రెడ్డి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకుడు అహ్మద్ హుసేన్ భార్య షబీరున్నిసా (70) అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, ఆజాం బాషా, ఖాజా హుసేన్ తదితరులు షబీరున్నిసా మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.